నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY


RNI NO:TELTEL/2022/81794

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 12 | శనివారం, 13 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# సీట్ల పెంపుపై కీలక సిఫార్సు

## పెరగనున్న ఎంపీ స్థానాలు.. 543 నుంచి 824కు పెంపు

### ప్రతిపాదించిన ఆర్థిక సలహా మండలి

### కేవలం 170 లోక్ సభ స్థానాలను డీలిమిటేషన్ చేయాలని సూచన

7

- హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, మెదక్ మూడుగా విభజన
- చేవెళ్లను రెండుగా చేసే ప్రతిపాదన..
- తెలంగాణలో 17 నుంచి 26 స్థానాలకు పెంపు
- ఏపీలో రాజంపేట, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, విశాఖపట్నం స్థానాలు మూడుగా విభజన
- మచిలీపట్నంను రెండుగా డీలిమిటేషన్
- ఏపీలో 25 నుంచి 38 స్థానాలకు పెరిగే అవకాశం

దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి కీలకమైన ప్రతిపాదనలను తెరపైకి తెచ్చింది. దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి ఏకంగా 824కు పెంచాలని సిఫార్సు చేసింది. ఓటింగ్ శాతాన్ని పెంచడం, పరిపాలనా సౌలభ్యం లక్ష్యంగా ఈ అధ్యయన నివేదికను రూపొందించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు సందర్భంగా స్థానాల సంఖ్యను 815గా అంచనా వేయగా, ఆర్థిక సలహా మండలి అంతకంటే అదనంగా మరో 9 స్థానాలను పెంచి 824 చేయాలని సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



# మెడికల్ బోర్డు.. రీ ఓపెన్

### యథావిధిగా నిర్వహించేందుకు చర్యలు

అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు చేపట్టాలి

సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

3

# బేబీ ఆర్యాంశ.. వైద్యానికి భరోసా

### చికిత్సకు ₹75 లక్షల సాయం

- చిన్నారికి స్పైనల్ మస్కులర్ అట్రోఫీ వ్యాధి
- ఒక్కో ఇంజక్షన్ ధర ₹1.50 కోట్లు
- దాతల ద్వారా ₹75 లక్షల సేకరణ
- మిగిలిన ఖర్చు రేవంత్ సర్కార్ భరించేందుకు గ్రీన్ సిగ్నల్





**వాస్తవ తెలంగాణ** స్పైనల్ మస్కులర్ అట్రోఫీ) టైప్ 2తో బాధపడుతున్న బేబీ ఆర్యాంశ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. చిన్నారికి ఉత్తమ వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్యాంశ్ చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్ నిధుల నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. తెలంగాణకు చెందిన ఏడాది వయసున్న ఆర్యాంశ్ ప్రాణాలను కాపాడేందుకు ఇంజెక్షన్‌కు రూ.1.5 కోట్లు అవసరం. జూన్ 20లోపు ఇంజెక్షన్ స్లాట్‌ను బుక్ చేసుకోవాలని, జులై నెలాఖరులోగా చికిత్స పూర్తిచేయాలని ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. దీంతో ప్రజల సహకారంతో ఇప్పటివరకు రూ.75 లక్షలను తల్లిదండ్రులు సేకరించారు. మరో రూ.75 లక్షలు కావాల్సి ఉండగా.. ఆ నిధుల సమీకరణకు ప్రభుత్వ సాయంపై ఆశలు పెట్టుకున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి, కావాల్సిన నిధులపై యూట్యూబర్ ఆదిరెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆదిరెడ్డి పోస్ట్‌కు సీఎం వెంటనే స్పందించారు. 'చిన్నారికి ఉత్తమ చికిత్స అందేలా చేస్తాం. సీఎంఆర్ఎఫ్ అధికారులు.. ఆ చిన్నారి తల్లిదండ్రులను సంప్రదిస్తారు. ఆర్యాంశ్ పూర్తిగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని ఎక్స్‌లో రేవంత్ పోస్ట్ చేశారు. సీఎం ఆదేశాలతో సీఎంఆర్ ఎఫ్ అధికారులు తక్షణమే చిన్నారి ఆర్యాంశ్ తల్లిదండ్రులను సంప్రదించనున్నారు.



# ఓట్ల వేటలో దొంగదారి

ఓట్ల తొలగింపునకు కుట్ర

30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్

పాలేరు బిఎల్ఏల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు

3

# టీఆర్ఎస్ ఎవరిది?

**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** టీఆర్ఎస్ అనే పేరుతో తెలంగాణ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉన్నది. అయితే దేశవ్యాప్తంగా టీఆర్ఎస్ అనే పేరు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. టీఆర్ఎస్ అనే పేరుకు సంబంధించిన వివాదం ముదురుతున్నది. ఆ పేరు తమదంటే తమదంటూ ప్రకటనలు ఇస్తున్నారు. ఆధారాలతో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా కలుస్తున్నారు. దీంతో టీఆర్ఎస్ అనే పేరు ఎవరిది?, ఎవరికి దక్కుతుందనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. కల్వకుంట్ల కవిత ఈ ఏడాది ఏప్రిల్ 25న తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో పార్టీని ప్రకటించారు. ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తెలంగాణ రక్ష?ణ సేన (టీఆర్ఎస్) పేరును ఇచ్చింది.




అయినప్పటికీ టీఆర్ఎస్ పేరు ఉండడంతో కవితతోపాటు ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. అయితే టీఆర్ఎస్ అనే పేరుపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలంటూ గతనెల ఒకటిన కవిత పలు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. దీనిపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) లీగల్ సెల్ ఈసీఐకి ఫిర్యాదు చేసింది. టీఆర్ఎస్ అనే పేరు తెలంగాణ సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నదని తెలిపింది. ఆ పేరుతో ప్రజల భావోద్వేగాలతోపాటు అనుబంధం ఉందని పేర్కొంది. ఇప్పటికీ తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గానే ప్రజలు గుర్తిస్తారని వివరించింది. అందువల్ల టీఆర్ఎస్ పేరును ఎవరికీ కేటాయించొద్దని ఈసీఐకి విజ్ఞప్తి చేసింది. కవిత స్థాపించిన టీఆర్ఎస్ పేరుపై దాదాపు 700 వరకు అభ్యంతరాలు ఈసీఐకి అందాయి.

# 19 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మండల అధ్యక్షుడు నత్తి దశరథ్






**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 12** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం అందజేశారు కోర్పోల్ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూపాయలు మొత్తం రూ 7.45 లక్షల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు అనారోగ్యానికి గురై హైదరాబాద్ సంగారెడ్డి పట్టణాల్లో ప్రైవేటు హాస్పటల్లో చికిత్స పంది కోలుకున్నారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దావోదర రాజనర్సింహ సిఫారసు తో సీఎం సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు 19 మంది లబ్ధిదారులు వారు అందజేసిన ఆస్పత్రుల బిల్లుల మేరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేయగా చెక్కులను అందజేశారు రెండు మూడు రోజుల్లో చెక్కులను సంబంధిత బ్యాంకుల్లో వెళ్లి డ్రా చేసుకోవాలని దశరథ్ సూచించారు లేని పక్షంలో గడువు ముగిసి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు కార్యక్రమంలో వెండి కోల్ శివంపేట్ గంగోజిపేట్ సర్పంచ్లు సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్ నవనీత అశోక్ పావేనా అంజమ్మ మల్లారెడ్డి గోవర్ధన్ ముదిరాజ్ సారా సంజయ్ సుదనయ్య ముదిరాజ్ ప్రభాకర్ రెడ్డి మహేష్ కాశీనాథ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చక్రియాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండరి కన్నుమూత



**చౌటపూర్ //వస్తావా తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 12** చౌటకూర్ మండలం చక్రియల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుంగె పాండరి 65 మృతి చెందా డు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పండరి శుక్రవారం శుక్రవారం ఉదయం కన్నుమూశారు గడచిన 40 ఏళ్లుగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగారు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఆయన తండ్రి దివంగత రాజ ర్సింహ కు ప్రధాన అన్న చారిడి గా కొనసాగాడు పండరి మృతి పట్ల మంత్రి దామోదర రాజనర్సిం ద్రుగ్వాంతిని వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో అహ ర్నిశలు పనిచేసిన నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు స్వగ్రామం లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియలకు ముల్కల్ చౌటకూర్ మండలాలకు చెందిన పలువురు నాయకులు హాజరై నివాళులర్పించారు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తుంగె పాండరి మృతి పార్టీకి తీరని లోటు అని సర్పంచ్ చిన్న రోడ్లపాటి అనసూయ రాజశేఖర్ పేర్కొన్నారు.

## ప్రీ ప్రైమరి స్కూల్ ఐసిడిఎస్ కు అప్పగించాలి - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//**రాష్ట్రంలో ప్రీ ప్రైమరి పాఠశాలల మూలంగాఐసీడీఎస్ నిర్వీర్యం ఐయే పరిస్థితి ఏర్పడిందని సీఐటీయూ జిల్లా ఉ పాధ్యక్షులు కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రీ ప్రైమరీ స్కూలు మూలంగా ఐసిడిఎస్ సంస్థకు నష్టం వచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రియ ప్రయోగం మీద తీసుకురావడం ద్వారా అనేక అంగన్వాడి సెంటర్లు మూతపడే అవకాశం ఉందని దీని మూలంగా అనేక మంది గర్భిణీ స్త్రీలు బాలింతలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకురావాల్సి వచ్చినా ప్రీ ప్రైమరీ స్కూళ్లను ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు అనుసంధానం చేయాలని ఆయన అన్నారు. గత 50 సంవత్సరాలుగా గ్రామాలలో శిశు మరణాలు తగ్గించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు ఇవ్వడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని గుర్తు చేశారు. ప్రీ ప్రైమరీ స్కూల్ రావడం ద్వారా పిల్లలు తగ్గడంతో పాటు సరైన పోషక విలువలు అందక అనేక మంది చిన్నపిల్లలు లబ్ధిదారులు నష్టపోతారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చినప్పటికీ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రీ ప్రైమరీ స్కూల్లో మరియు పీఎం శ్రీ స్కూల్ లను ఐసిడిఎస్ కు అప్పగించాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ ,అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ, విజయలక్ష్మి, నాగరాణి,ధనలక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల వేటలో దొంగదారి

- చోట ఓట్ల తొలగింపునకు కుట్ర
- 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్
- పాలేరు బిఎల్‌ఏల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు

**ఖమ్మం వాస్తవ తెలంగాణ** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

### ఎస్ఐఆర్ ఒక పెద్ద భూతం.. దొంగదారి చర్య!

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా.. వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

### నిన్న ఓట్లు.. నేడు ఏకంగా సీట్లే దొంగిలిస్తున్నారు

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్ గారికి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు.. ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు.

# మెడికల్ బోర్డు.. రీ ఓపెన్



## యథావిధిగా నిర్వహించేందుకు చర్యలు

- సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో ప్రారంభించాల్సిందిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, వివాదరహితంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్ బెల్ట్ ప్రాంత శాసన సభ్యులు, మంత్రులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా మెడికల్ బోర్డు అంశాన్ని వారు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను వివరించారని చెప్పారు. ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియ ద్వారా నిజంగా అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు.

### ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి

అలాగే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామన్నారు. వీటిలో 555 ఎక్స్టర్నల్ పోస్టులు ఉండగా... 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్లైన్ పద్ధతిలో చేపట్టి వివాద రహితంగా అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించామన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200 మంది లబ్ధి పొందారని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకు భరోసా కల్పించేలా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా బ్యాంకులతో సంప్రదింపులు జరిపి ఇటీవలే సింగరేణి ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా కల్పించామన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామన్నారు.

వాస్తవ తెలంగాణ

### మరిన్ని ఉపాధి అవకాశాల దిశగా

ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా కార్మికులకు లాభాల వాటాను చెల్లించామని తెలియజేశారు. గత రెండేళ్లలో రూ.1500 కోట్లను లాభాల వాటా రూపేనా చెల్లించినట్లు వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్‌ను చెల్లిస్తున్నామని, 202324లో ఒక్కొక్కరికీ రూ.5,000 చొప్పున, 202425లో రూ.5,500 చొప్పున లాభాల బోనస్ను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా సింగరేణిని బహుముఖంగా విస్తరించేందుకు, కొత్త బొగ్గు బ్లాక్లు సాధించేందుకు తద్వారా ఉద్యోగుల వారసులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయన్నారు. ఒడిశా నైనీ బ్లాక్ అనుమతులతోపాటు బొగ్గు ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వంలో తీసుకున్న ప్రత్యేక చొరవను గుర్తుచేశారు.

# నైపుణ్యాభివృద్ధిపై గీతం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** నైపుణ్యాభివృద్ధి, కెరీర్ అభివృద్ధి, పరిశ్రమకు సంసిద్ధత, ప్రపంచ ఉన్నత విద్యపై అవగాహనను విద్యార్థులలో పెంపొందించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 'జూన్ 2026 సెషన్ సిరీస్' పేరిట ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ విషయాన్ని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ శుక్రవారం విడుదల చేసి ఒక ప్రకటనలో వెల్లడించారు.విజయవంతమైన పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు, విభిన్న రంగాలకు చెందిన నిపుణులతో గీతం విద్యార్థులను అనుసంధానించడంలో టీఎంసీజీ వేదిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పరస్పర సంభాషణల ద్వారా, విద్యార్థులు తరగతి గది అభ్యాసానికి తోడ్పడే ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందుతారని, ఇవి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విజయవంతమైన కెరీర్ల కోసం వారిని సిద్ధం చేస్తారని వివరించారు.జూన్ 2026 సెషన్ సిరీస్'లో, ప్రముఖ పూర్వ విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు వర్ధమాన కెరీర్ అవకాశాలు, విదేశాలలో ఉన్నత విద్య, కృత్రిమ మేధస్సు (ఏఐ), ప్రొడక్ట్ మేనేజ్ మెంట్, డేటా అనలిటిక్స్ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను, నైపుణ్యాన్ని గీతం విద్యార్థులతో పంచుకుంటారని ఆమె పేర్కొన్నారు.ఇందులో భాగంగా, జూన్ 11న, 'సరిహద్దులకు ఆవల: అమెరికాలో కృత్రిమ మేధస్సు అధ్యయన ప్రయాణం' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి మాస్టర్స్ విద్యార్థిని శ్రీజ నల్లమోతు ప్రసంగిస్తారని తెలిపారు. జూన్ 12న, 'సరిహద్దులకు ఆవల: విదేశాలలో ఉన్నత విద్యకు మీ ప్రయాణం' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్ పట్టభద్రుడు హార్దిక్ మల్లిచెట్టి ఉపన్యసిస్తారన్నారు. జూన్ 14న, 'ఉత్పత్తి సంబంధిత పాత్రలను' గ్లోబల్ డేటా పీఎల్సీ ప్రొడక్ట్ అనలిస్ట్ వంశిక సాయి బొత్స పరిచయం చేస్తారని వెల్లడించారు. జూన్ 15న, 'యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ కు ప్రయాణం' అనే అంశంపై అక్కడి రీసెర్చ్ అసిస్టెంట్ ఆకాంక్ష గోవిందరాజు వివరిస్తారన్నారు. జూన్ 21న, 'డేటా అనలిటిక్స్ భవిష్యత్తును నడిపించడం: కృత్రిమ మేధస్సు, నైపుణ్యాలు, కెరీర్' అనే అంశంపై ఎంఎస్డీ డేటా సైన్స్ మేనేజర్ సమీక్ష నిమ్జే ఉపన్యసిస్తారని తెలిపారు. జూన్ 23న, 'విదేశాలలో ఉన్నత విద్యలో చేరడానికి సరైన సమయాన్ని విశ్లేషించడం'పై నార్త్ కరోలినా స్టేట్ యూనివర్సిటీ మాస్టర్స్ విద్యార్థిని ఎన్.శ్రేయారెడ్డి సలహాలిస్తారన్నారు. జూన్ 26న, 'స్పష్టతతో, లక్ష్యంతో విదేశాలలో ఎలా చదువుకోవాలి' అనే అంశంపై పోలాండ్ లోని కోజ్మిన్స్కి విశ్వవిద్యాలయం మాస్టర్స్ విద్యార్థి సాయిరామ్ నాగేష్ మార్గదర్శనం చేస్తారని తెలియజేశారు.వీటి ముఖ్య ఉద్దేశం, విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలను అర్థం చేసుకోవడం, ప్రపంచవ్యాప్త విద్యావకాశాలను అన్వేషించడం, విదేశాలలో పనిచేస్తున్న, చదువుతున్న పూర్వ విద్యార్థుల నుంచి లోతైన అవగాహనను పొందడం, వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో విజయవంతమైన వృత్తి జీవితానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో సహాయపడటమని డాక్టర్ రోజీనా వివరించారు.ఆయా సెషన్లలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని, వక్తలతో సంభాషించాలని, అలాగే తమ విద్య, వృత్తి జీవితాల గురించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని డాక్టర్ మాథ్యూ విద్యార్థులను ప్రోత్సహించారు. "విద్యార్థులు అనుసరించాలనుకుంటున్న మార్గంలో ఇప్పటికే విజయవంతంగా పయనించిన వ్యక్తుల నుంచి నేర్చుకోవడానికి ప్రతి సెషన్ ఒక అవకాశాన్ని అందిస్తుంది. ఈరోజు తీసుకునే నిర్ణయాలే రేపటి అవకాశాలను తీర్చిదిద్దుతాయి" అని ఆమె అన్నారు. ఇప్పటివరకు టీఎంసీజీ వివిధ రంగాలలో 149 నైపుణ్యాభివృద్ధి సెషన్లను విజయవంతంగా నిర్వహించిందని, తద్వారా వందలాది విద్యార్థులకు మార్గదర్శనం, పరిశ్రమ అనుభవం, ఉన్నత విద్యపై అవగాహన కలిగినట్టు డాక్టర్ రోజీనా మాథ్యూ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తోపాజి ప్రమాణ స్వీకారం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంగారెడ్డికి చెందిన తోపాజి అనంత కిషన్ హైదరాబాద్లోని చంపాపేటలో ఉన్న సామ సరస్వతి గార్డెన్ శనివారం ప్రమాణస్వీకారం నిర్వహించారు. మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సమక్షంలో తోపాజి అనంత కిషన్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంత కిషన్ మాట్లాడుతూ.. తనకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు

# బీరంగూడ స్మశాన వాటిక కబ్జా నుండి కాపాడండి- బీరంగూడ గ్రామ అధ్యక్షులు అదెల్లి రవీందర్



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** బీరంగూడ స్మశాన వాటిక కబ్జా నుండి కాపాడి సమాధులు తొలగించిన వారిని కఠినంగా శిక్షించాలని బీరంగూడ గ్రామ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు అదెల్లి రవీందర్ ఎడ్ల రమేష్ రమేశగౌడ్ మాట్లాడుతూ బీరంగూడ స్మశాన వాటిక అనుకోని 993 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నస్తూ బీరంగూడ గ్రామస్తుల సమాధులు తొలగించరాని తక్షణమే కబ్జాదారులను కఠినంగా శిక్షిస్తూ బీరంగూడ స్మశాన వాటిక కబ్జా కాకుండా తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు తీసుకొంటామని డిప్యూటీ తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బీరంగూడ కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ నందరం రమేష్ గౌడ్ ఉపాధక్షులు పిర్జపతి సత్యనారాయణ నక్కలకిష్టయ్య ప్రధాన కార్యదర్శి చిన్న వీరేశం కార్యదర్శి దండు జ్ఞానేశ్వర్ కోశాధికారి బంటు శివ కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్ మాకం బిక్షపతి ప్రభాకర్ ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి దమ్ముంటే ఇంటి దొంగ పేరు బయటపెట్టు: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**మీనాక్షికి ద్రోహం చేసింది మీ పార్టీ వాడే**

**హరీష్ రావు నిజాలు చెబితే ఎందుకు ఉలికిపాటు- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** కాంగ్రెస్ అవినీతి, అక్రమాలపై సమాధానం ఇవ్వు జగ్గారెడ్డి.మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలి.బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తుందని విమర్శించే ముందు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత రాజకీయాలపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు.మీనాక్షి నటరాజన్‌కు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నప్పటికీ, ఆమె నామినేషన్ ప్రక్రియను అడ్డుకునేలా సమాచారం ఇచ్చింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులేనన్న ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.కామాలు, ఫుల్‌స్టాప్‌ల వల్లే నామినేషన్ ఆగిపోయిందని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేలి " అని విమర్శించారు. జాతీయ పార్టీ ఇంచార్జి స్థాయి నాయకురాలి అఫిడవిట్‌లో తప్పులు జరగడం కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు.అలాగే, సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా చెప్పబడుతున్న వ్యక్తే మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచాడనే ఆరోపణలపై కాంగ్రెస్ ఎందుకు మౌనం పాటిస్తోం దని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలను దాచిపెట్టేందుకే బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.దొంగతనం చేసింది బీజేపీ వాళ్లు , బురద జల్లేది బిఆర్ఎస్ అని అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారు. మధ్యప్రదేశ్ మంత్రులే ఆధారాలతో సహా మీ తెలంగాణ కాంగ్రెస్ నాయకులే సమాచారం ఇచ్చారని కుండబద్దలు కొడితే దానికి సమాధానం చెప్పే దమ్ము మీకు లేదు.హరీష్ రావు విమర్శలు ఊహాగానాలు కావు... ఆధారాలతోనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అంశాలను ప్రజల ముందుకు తీసుకొస్తు న్నారులి " అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని కోవర్టుల వ్యవహారాన్ని బయటపెట్టినందుకే హరీష్ రావుపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు.మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ విచారణకు ఆదేశించి నిజాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.మీనాక్షి నటరాజన్ కు ద్రోహం చేసింది ముఖ్యమంత్రి వర్గమే అని తెలిసిన మీరెందుకు మాట్లాడడం లేదు జగ్గారెడ్డి గారు ... మీ నోరు ఎవరు నొక్కేశారు ...?ముఖ్యమంత్రి కోసం రూ.100 కోట్లతో నిర్మిస్తున్న గెస్ట్ హౌస్, యూనిఫామ్ టెండర్లు, ప్రభుత్వ వ్యయాలు, హెలికాప్టర్ అద్దె ఖర్చులులి వంటి అంశాలపై హరీష్ రావు లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని కోరారు.సంగారెడ్డిలో ప్రజల చేతిలో ఓటమి పాలైన జగ్గారెడ్డికి, ప్రజల గుండెల్లో ఉంటూ ఆరు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన ప్రజా నాయకుడు హరీష్ రావు గారిని విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి లాగా దొంగ హామీలిచ్చి , అబద్దాలు చెప్పి, ఢిల్లీ వాళ్ల కాళ్లు మొక్కి పదువులు తెచ్చుకుని అలవాటు మిది ...?హరీశ్ రావు ఎప్పుడు రైతులు, పేదల పక్షాన పోరాడుతూ ప్రజల మధ్యనే ఉండే నాయకుడు. కానీ మీరు మాత్రం పదవికోసం ఢిల్లీ నాయకుల చుట్టూ తిరుగుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రాపకం కోసం ఆరాటపడుతున్నారు. ఎవరైనా కోవర్టులు ఉంటే తోడ్కలు తీస్తామని జగ్గారెడ్డి గారు ప్రగల్భాలు పలుకుతున్నారు. మీకు నిజంగా అంత దమ్ముంటే , ముందుగా సీటు రాకుండా అడ్డుకున్న ఆ ముఖ్యమంత్రి అనుచరుడైన కోవర్టు పేరు బయటపెట్టండి.రేవంత్ రెడ్డిని టీడీపీ కోవర్ట్ అని, పార్టీని నాశనం చేయడానికి వచ్చిన బ్లాక్ మెయిలర్ అని గాంధీ భవన్ మెట్లు మీద కూర్చొని తిట్టిన జగ్గారెడ్డి.

ఈ రోజు పదవి కాపాడుకోవడం కోసం అదే రేవంత్ రెడ్డికి వంతపాడటం మీ దిగజారుడుతానికి నిదర్శనం.ఫార్మాసిటీ రద్దుతో రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, ఉద్యోగాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, రైతులు--పేదలు--యువత సమస్యలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఇలాంటి కుంటి సాకులు చెబుతూ మీడియా ముందు అడ్డగోలుగా మాట్లాడుతున్నారాని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణన్యూస్** పటాన్ చెరు మండలం ఇంద్రేశం మున్సిపల్ కేంద్రం, పార్వతీపురం కాలనీలో నిర్వహించిన శ్రీమతి నగరాణి ఢ శ్రీ విద్యాసాగర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు నిండాలని ఆకాంక్షించారు.కొత్త ఇంటిలో కొత్త ఆనందాలు వెల్లివిరియాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి , పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ , రాజు , ప్రశాంత్ , విజయభాస్కర్ పాల్గొన్నారు.

# అర్హులకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధిం CMRF LOC ద్వారా మంజూరైన 8,50,000/- ఎనిమిది లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ఎల్ ఓ సి మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకు అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ కి చెందినశ్రీమతి రత్నకుమారి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి CMRF LOC ద్వారా మంజూరైన 4,50,000/- నాలుగు లక్షల యాభై వేల రూపాయలు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి పార్వతి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి CMRF LOC ద్వారా మంజూరైన 4,00,000/- నాలుగు లక్షల రూపాయలు మంజూరి అయినవి అని PAC చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఏసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పిఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, శర్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి




**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** న్యాయ విజ్ఞాన సదస్సులో లీగల్ సర్వీస్ న్యాయవాది కాత్రోత్ రాజు నాయక్ పిలుపు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ,మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండలంలోని తుల్జారంపేట గ్రామ డ్వాక్రా సంఘంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లీగల్ సర్వీస్ న్యాయవాది జె.రాజు నాయక్..... మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపంగా మారిందని, దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. చదువుకోవాల్సిన వయస్సులో ఉన్న బాలబాలికలను పనుల్లో పెట్టకుండా, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల సౌకర్యాలను వినియోగించుకుని వారికి నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. చిన్నారులను ఉన్నత విద్యాభ్యాసం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరేలా తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు కృషి చేయాలని ఆయన అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో డ్వాక్రా మహిళలు కీలక పాత్ర పోషించాలని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంపొందించి చిన్నారుల హక్కులను పరిరక్షించాలని కోరారు. అలాగే ఎవరైనా చట్టవిరుద్ధంగా చిన్నపిల్లలను పనిలో పెట్టుకున్నా లేదా వారితో పని చేయించినా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సి. హెచ్. స్వరూప రాణి,న్యాయవాది జాత్రోత్.రవి నాయక్, ఇంద్రకాంతి పథకం సీసీ ప్రమీల, లీగల్ సర్వీస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం- పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పిఏసి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని , రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పిఏసి చైర్మన్ గాంధీ ఆదేశించారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని. ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,రాజ చైర్మన్ గాంధీ తెలిపారు .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఏసి చైర్మన్ గాంధీ . పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

- మలేషియా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వక భేటీ
- అలాగే శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై సుధీర్ఘ చర్చ
- పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వివరణ
- శేరిలింగంపల్లిని బంపర్ మెజార్టీతో గెలిపిస్తాం
- కేటీఆర్ మార్గదర్శకంలో ప్రతి డివిజన్ లో జెండా ఎగరవేస్తాం
- శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శేరిలింగంపల్లి ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా సమావేశం అయ్యారు. మలేషియా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా కలిసి ఆయనకు చిర్రా రవీందర్ యాదవ్ మొక్కను బహుమతిగా అందించారు. అనంతరం మలేషియా పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ సుధీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మారిన రాజకీయ పరిస్థితులను సైతం కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లినట్లుగా పేర్కొన్నారు. నియోజకవర్గం లోని పలు డివిజన్ లోని పార్టీ సమస్యలను సైతం కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీకి తిరుగులేదని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. కేటీఆర్ మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని గెలిపించుకొని తీరుతామని చెప్పారు. మరోవైపు అన్ని డివిజన్ లోనూ భారాస జెండాను ఎగరవేస్తామంటూ చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టండి
- నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి కావాల్సిందే
- పాలకవర్గం సభ్యులు, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి







**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఇస్నాపూర్ డంప్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం.ఐదు మున్సిపాలిటీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై సమీక్ష-పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఇటీవల శంకుస్థాపన చేసిన 75 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెలలో ప్రతి మున్సిపాలిటీలో చేపట్టిన 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల పరిధిలో 50 శాతం పనులు ప్రారంభమయ్యాయని.. మిగిలిన పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభం కావడంలేదని చైర్మన్ జనార్ధన్, కమిషనర్ నాగేందర్ తెలిపారు. టెండర్లు పొంది.. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు అందరినీ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు.. తిరిగి టెండర్లు రీ కాల్ చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. గడ్డపోతారం పరిధిలో మొత్తం 15 పనులకు శంకుస్థాపన చేయగా.. వచ్చే వారంలో అన్ని పనులు ప్రారంభమవుతాయని కమిషనర్ తాన్య తెలిపారు. అభివృద్ధి పనుల అంశంలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు.ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే అధికారులు, ప్రజా ప్రతినిధులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఇస్నాపూర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడతామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 10 ఎకరాలు కేటాయించి.. బయో మైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి మున్సిపల్ పరిధిలో పది కోట్ల రూపాయలతో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సంయుక్తంగా నిధులు అందించనున్నాయని.. ఇందుకు సంబంధించి ఆయా మున్సిపల్ పాలకవర్గాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ వారి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు సుమలత, ప్రమీల, సుష్మ, కుమార్ గౌడ్, జనార్ధన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేందర్ గౌడ్, కమిషనర్లు వెంకట కిషన్, అజయ్ రెడ్డి, తాన్య, దశరథ్, నరేందర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఫోరమ్ కమిటీ సభ్యుల ఎన్నిక



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి ఆధ్వర్యంలో సదాశివపేట మండల బ్లాక్ అధ్యక్షులు సిద్దన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ సదాశివపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గా చందాపూర్ సర్పంచ్ పట్లోళ్ల మల్లేష్ . నాగులపల్లి సర్పంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి శివానంద్ గౌడ్. జాయింట్ సెక్రటరీ పెద్దాపూర్ సర్పంచ్ మనిషా బాల్ రాజ్ గౌడ్. వివిధ గ్రామాల సర్పంచులు మఖ్దూమ్ పటేల్ . అశిరెడ్డి .నికిత బింబాదర్ చారి. మోహన్ గౌడ్. అనిత శ్రీనివాస్. దుర్గ ప్రసాద్. దేవి సింగ్. తులసి సత్యనారాయణ. శంకరయ్య. ఫోరం కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ముగిసిన టీజిఐఐసి ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

### విజేతలకు బహుమతులు అందజేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎం.డి శశాంక





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన టీజిఐఐసి ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ మూడో రోజైన శుక్రవారం ఉద్యోగుల సాంస్కృతిక వేడుకల తో ముగిసింది. శుక్రవారం గచ్చిబౌలి ఐఎస్ బి లోని ఖేంకా ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల లో టీజిఐఐసి ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డాన్స్ లు చేస్తూ , పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు. అనంతరం రెండురోజుల పాటు జరిగిన క్రీడా పోటీల్లో గెలిచిన విజేతలకు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎండీ శశాంక లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు వీలైనప్పుడల్లా తమ హాబీ లకు పదును పెట్టాలని, తద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీజిఐఐసి ఈడి లు పవన్, వీరారెడ్డి లతో పాటు సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంద్రేశం మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని పట్టణ అభివృద్ధి, పరిపాలనా సామర్థ్యం మరియు ప్రజా సేవల మెరుగుదలపై సమగ్ర సమీక్ష నిర్వహించాము. ప్రజాధన వినియోగంలో పూర్తి జవాబుదారీతనం పాటిస్తూ, ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పారదర్శకత మరియు నాణ్యతను నిర్ధారించాలని అధికారులను ఆదేశించాము.సమావేశంలో ప్రధానంగా పారిశుధ్య వాహనాల ఇంధన వినియోగ నియంత్రణ, ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు అమలు, అక్రమ లేఅవుట్లు మరియు ఆక్రమణలపై కఠిన చర్యలు, అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించాము. అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారానికి 24/7 మున్సిపల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశాము.పట్టణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా ప్రజాహితమే ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించాను.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి , మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గృహిణి కాదు.. దేశ నిర్మాత

## ఆమె సేవలకు నెలకు రూ.30 వేలు

- సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు..
- ఇల్లాలి ఇంటి సేవలకు కొత్త నిర్వచనం..
- రోడ్డు ప్రమాదంలో మరణించిన మహిళ కుటుంబానికి ఊరట
- ఆమె మరణంతో కుటుంబాలు కోల్పోయే నష్టానికి విలువ కట్టిన కోర్టు

**వాస్తవ తెలంగాణ** గృహిణుల అపారమైన శ్రమను, కుటుంబం కోసం వారు చేసే త్యాగాలను గుర్తిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గృహిణులు కేవలం ఇంటి పనులు చేసే వ్యక్తులు కాదు.. కటుంబ నిర్మాణంలోనే కాకుండా సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తారని కోర్టు పేర్కొంది. గృహిణి కుటుంబాన్ని నిర్మిస్తుంది. కుటుంబం దేశాన్ని నిర్మిస్తుంది.. అందుకే గృహిణి అంటే దేశ నిర్మాత అని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

### కనీస విలువ రూ.30,000..

2001 పంజాబ్ లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మరణించిన మహిళ కుటుంబానికి నష్టపరిహారం పెంచాలంటూ దాఖలైన అప్పీలును సుప్రీంకోర్టు విచారించింది. 2024లో పంజాబ్ - హర్యానా హైకోర్టు సదరు మహిళ భర్త, ముగ్గురు పిల్లలకు కలిపి దాదాపు రూ.8లక్షల పరిహారాన్ని ఖరారు చేసింది. అయితే, తాజాగా జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్‌కె సింగ్ లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా గృహిణుల సామాజిక, ఆర్థిక విలువను తక్కువగా అంచనా వేయడాన్ని ధర్మాసనం తప్పు బట్టింది. ఇకపై మోటారు ప్రమాదాల్లో గృహిణులు మరణించినా లేదంటే శాశ్వత వైకల్యానికి గురైనా.. వారి కుటుంబాలు కోల్పోయే గృహ సంరక్షణ నష్టాన్ని ఒక ప్రత్యేక నష్టపరిహార కేటగిరీగా పరిగణించాలని ఆదేశించింది. ఈ సేవల కనీస విలువను నెలకు రూ. 30,000గా నిర్ధారిస్తూ కోర్టు సంచలన తీర్పును ఇచ్చింది.





### ఆందోళన వ్యక్తం చేసిన కోర్టు..

ఈ తీర్పు సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.. సంపాదించే వారే నిజానికి గృహిణిపై పూర్తిగా ఆధారపడతారు. కానీ, వాస్తవానికి సమాజంలో దక్కాల్సిన గుర్తింపు వారికి దక్కడం లేదు. భవిష్యత్‌లో ఆమెను 'గృహిణి' అనడం కంటే 'దేశ నిర్మాత' అని పిలవడమే సముచితమని ధర్మాసనం తెలిపింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మహిళల పాత్ర అమూల్యమైనదని పేర్కొంది. దేశ జీడీపీలో మహిళల ఉచిత సేవల వాటా 15 నుంచి 17 శాతం వరకు ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. రోడ్డు ప్రమాదాల పరిహారం కేసుల్లో జరుగుతున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం చేసిన కోర్టు.. ఈ కేసులను ఏడాది లోపు పరిష్కరించేలా చూడాలని అన్ని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులను ఆదేశించింది.

### లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం..

ప్రజల మానసిక స్థితిలో మార్పు వచ్చేవరకు గర్భధారణ పూర్వ, ప్రసవ పూర్వ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ పీఎన్‌డీటీ) చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. లింగ నిర్ధారణ కేసులో ఓ వైద్యుడి అప్పీల్ ను తిరస్కరించిన కోర్టు.. ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు చేసింది. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటినా దేశ రాజధాని ఢిల్లీతో సహా పలు నగరాల్లో ఆడపిల్లల చదువు, రక్షణ కోసం ఇంకా పోస్టర్ల ద్వారా ప్రచారం చేయడం విచారకరమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆడపిల్ల పుట్టే హక్కుపై ఎలాంటి ప్రశ్నలు లేని రోజే నిజమైన సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొంది.

# భారీ కొనుగోళ్లకు బ్రేక్

- పెట్రోల్, డీజిల్ విక్రయాలపై ఆంక్షలు
- కేంద్రం సంచలన నిర్ణయం
- 200 లీటర్ల మించి కొనుగోలుకు నో
- అన్ని పెట్రోల్ బంకులకు కేంద్రం ఆదేశం
- దేశ వ్యాప్తంగా ఈ రోజు నుంచే అమలు

**వాస్తవ తెలంగాణ** దేశంలో పెట్రోల్, డీజిల్ విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆంక్షలు విధించింది. పారిశ్రామిక, వాణిజ్య, సంస్థాగత వినియోగదారులు సాధారణ పెట్రోల్ బంకుల నుంచి ఇంధనాన్ని కొనుగోలు యకుండా కేంద్రం నిరోధించింది. వీరంతా తమకు కావలసిన ఇంధనాన్ని కేవలం బల్క్ సేల్ పాయింట్ల నుండే సేకరించాలని అధికారిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రాథమికంగా 90 రోజుల పాటు అమలులో ఉండే ఈ ఆంక్షలు తక్షణమే వర్తిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. బల్క్ ధరలకు, రిటైల్ ధరలకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసం కారణంగా పెద్ద పెద్ద పరిశ్రమలు సాధారణ బంకుల నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేస్తుండటంతో, కొన్ని ప్రాంతాల్లో డీజిల్‌కు అసాధారణ డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ డీజిల్ ధర సాధారణ బంకుల్లో రూ. 95.20 ఉండగా, బల్క్ కొనుగోలుదారులకు అది రూ. 134.50గా ఉంది.

### ధరల వ్యత్యాసానికి కారణం ఇదే!


ఫిబ్రవరి చివరి వారంలో పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు భారీగా పెరిగాయి. అయితే, సాధారణ వినియోగదారులపై ఆ భారం పడకుండా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు రిటైల్ ధరలను నియంత్రించాయి. కానీ, టెలికాం టవర్లు, విద్యుత్ ఉత్పత్తి, ఇతర పారిశ్రామిక అవసరాల కోసం డీజిల్‌ను పెద్ద మొత్తంలో వాడే 'బల్క్ వినియోగదారుల'కు మాత్రం అంతర్జాతీయ మార్కెట్ ధరలనే వసూలు చేస్తున్నారు. దీనివల్ల రిటైల్ బంకుల ధరలు, వాస్తవ ఉత్పత్తి వ్యయం కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ఈ వ్యత్యాసాన్ని ఆసరాగా చేసుకుని పరిశ్రమలు బంకుల వైపు మళ్లాయి. దీనిని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ జూన్ 11న 'మోటార్ స్పిరిట్ అండ్ హై స్పీడ్ డీజిల్ (టెంపరరీ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై త్రూ రిటైల్ అవుట్‌లెట్స్) ఆర్డర్, 2026'ను జారీ చేసింది.

### కొనుగోళ్లపై పరిమితులు.. రీసేల్ చేస్తే శిక్షార్హం!

ప్రస్తుత అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, షిప్పింగ్ లాజిస్టిక్స్ సమస్యల వల్ల చమురు సరఫరా వ్యవస్థపై ప్రభావం పడిందని కేంద్రం తెలిపింది. కొత్త ఉత్తర్వుల ప్రకారం, పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులు సాధారణ బంకులకు రాకుండా నిరోధించడమే కాకుండా, రిటైల్ బంకుల్లో డీజిల్ అమ్మకాలను కేవలం వాహనాల ఇంధన ట్యాంకులకు లేదా ఆమోదించిన కంటైనర్లకు మాత్రమే పరిమితం చేశారు. ఏ ఒక్క కస్టమర్ లేదా వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ విక్రయించకూడదని పరిమితి విధించారు. ఇలా కొనుగోలు చేసిన డీజిల్‌ను వేరే ఎవరికీ తిరిగి విక్రయించకూడదని స్పష్టం చేశారు

### ప్రభుత్వం ఆందోళన..

సాధారణ ప్రజల కోసం కేటాయించిన ఇంధనాన్ని బల్క్ వినియోగదారులు కొనుగోలు చేయడం వల్ల స్థానికంగా కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, తద్వారా సామాన్యుడికి అవసరమైన నిత్యావసర సేవలకు అంతరాయం కలుగుతుందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆంక్షలను అమలు చేసే పూర్తి బాధ్యతను ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలకు అప్పగించారు. అలాగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇంధన నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అనధికారిక కొనుగోళ్లు, ఇంధన మళ్లింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే 'నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠినంగా శిక్షిస్తామని కేంద్రం హెచ్చరించింది. అయితే, అత్యవసర పరిస్థితుల్లో ఏవైనా ప్రత్యేక మినహాయింపులు ఇవ్వాల్సి వస్తే ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా నిర్ణయిస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.



# సీట్ల పెంపుపై కీలక సిఫార్సు

## పెరగనున్న ఎంపీ స్థానాలు

- 543 నుంచి 824కు పెంపు
- ప్రతిపాదించిన ఆర్థిక సలహా మండలి
- కేవలం 170 లోక్ సభ స్థానాలను డీలిమిటేషన్ చేయాలని సూచన
- హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, మెదక్ మూడుగా విభజన
- చేవేళ్లను రెండుగా చేసే ప్రతిపాదన..
- తెలంగాణలో 17 నుంచి 26 స్థానాలకు పెంపు
- ఏపీలో రాజంపేట, కడప, నంద్యాల, కర్నూలు,
- అనంతపురం, విశాఖపట్నం స్థానాలు మూడుగా విభజన
- మచిలీపట్నంను రెండుగా డీలిమిటేషన్
- ఏపీలో 25 నుంచి 38 స్థానాలకు పెరిగే అవకాశం

**వాస్తవ తెలంగాణ** దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి కీలకమైన ప్రతిపాదనలను తెరపైకి తెచ్చింది. దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతమున్న 543 నుంచి ఏకంగా 824కు పెంచాలని సిఫార్సు చేసింది. ఓటింగ్ శాతాన్ని పెంచడం, పరిపాలనా సౌలభ్యం లక్ష్యంగా ఈ అధ్యయన నివేదికను రూపొందించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లు సందర్భంగా స్థానాల సంఖ్యను 815గా అంచనా వేయగా, ఆర్థిక సలహా మండలి అంతకంటే అదనంగా మరో 9 స్థానాలను పెంచి 824 చేయాలని సూచించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

### తెలుగు రాష్ట్రాల్లో భారీ మార్పులు..

ఆర్థిక సలహా మండలి తాజా నివేదిక ప్రకారం తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పలు కీలక నియోజకవర్గాల రూపురేఖలు మారనున్నాయి. తెలంగాణలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, మెదక్ నియోజకవర్గాలను మూడేసి కొత్త నియోజకవర్గాలుగా మార్చాలని, చేవెళ్ల స్థానాన్ని రెండుగా విభజించాలని స్పష్టం చేసింది. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో భారీ మార్పులు సూచించింది. రాజంపేట, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, విశాఖపట్నం నియోజకవర్గాలను మూడేసి స్థానాలుగా విడగొట్టాలని, మచిలీపట్నం నియోజకవర్గాన్ని రెండుగా విభజించాలని ప్రతిపాదించింది.

### ఏపీ, తెలంగాణలకే ఎక్కువ ప్రయోజనం!

2024 ఎన్నికల గణాంకాల ప్రకారం దేశంలో ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో సగటున 18.2 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. గత నాలుగు సార్వత్రిక ఎన్నికల (2009, 2014, 2019, 2024) సరళిని పరిశీలిస్తే, పెద్ద నియోజకవర్గాలతో పోలిస్తే చిన్న నియోజకవర్గాల్లోనే ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదవుతున్నట్లు మండలి గుర్తించింది. మొత్తం 543 స్థానాల్లో 373 నియోజకవర్గాలను యథాతథంగా ఉంచి, మిగిలిన 170 స్థానాలను విభజించడం ద్వారా జాతీయ స్థాయిలో ఓటింగ్ శాతం 2.32% పెరుగుతుందని, తద్వారా 2.23 కోట్ల మంది అదనంగా ఓటు హక్కు వినియోగించుకుంటారని అంచనా వేసింది. ఈ విభజన వల్ల దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో 6.55%, ఆంధ్రప్రదేశ్‌లో 3.52% మేర ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని నివేదిక స్పష్టం చేసింది.

### హైదరాబాద్‌లో మారుతున్న భాషా సమీకరణాలు

హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల వివరాలను కూడా నివేదిక ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఇక్కడ ఉర్దూ మాట్లాడే వారి సంఖ్య 10.66 లక్షలుగా (మొత్తం ఓటర్లలో 64%) ఉందని వెల్లడించింది. అలాగే తెలుగు మాట్లాడేవారు 28%, హిందీ మాట్లాడేవారు 5.15% మంది ఉన్నట్లు పేర్కొంది. ఈ భాషా, జనాభా వైవిధ్యం ఆధారంగానే హైదరాబాద్‌ను మూడు నియోజకవర్గాలుగా విభజించాలని సిఫార్సు చేసింది. నియోజకవర్గాల పెంపునకు పట్టణ, ఎస్సీ, ఎస్టీ, మహిళల జనాభాతో పాటు భాషా సమీకరణాలను, గత ఎన్నికల పోలింగ్ శాతాలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించింది.

### ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లు పెరుగుతాయంటే..?

మండలి సిఫార్సుల ప్రకారం దేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో పెరగాల్సిన స్థానాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రస్తుతమున్న 80 స్థానాల నుంచి అత్యధికంగా 120 స్థానాలకు చేరనుంది. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర (48 నుంచి 72), పశ్చిమ బెంగాల్ (42 నుంచి 63), బీహార్ (40 నుంచి 60) ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వస్తే తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి, కర్ణాటక 28 నుంచి 42కి పెరగనున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న 25 స్థానాల నుంచి 38 స్థానాలకు, తెలంగాణ 17 స్థానాల నుంచి 26 స్థానాలకు పెరగాలని ఆర్థిక సలహా మండలి ప్రతిపాదించింది. అలాగే మధ్యప్రదేశ్ (44), గుజరాత్ (39), రాజస్థాన్ (38), ఒడిశా (32), కేరళ (30) స్థానాలకు పెరిగే అవకాశం ఉంది



